శ్రీకమలామనోల్లసిత సీలదయాపరపాహిపాహిలో । కైకశర ణ్యదానవకులాంతక యోయభయప్రదాతను । శ్లోకహ చేయటంచదితిజుల్ గుమిగా మొరశేయ సన్నుతుల్ । గైకొను రామమూర్తి మన కాంక్షలొసంగు విచారమేటికిక్ ॥ ౧ ॥ మనవి గ్రహింపవే కరుణమానక లోకములోన రావణుం । డనునొక దొడ్డదానవు డహర్నిశముల్ మము బాధపెట్టుమే । మని మొనగెల్వజాలమనియారటబొందుసురాళిసాదరిం । చినఘున రామమూర్తి మనచింతలు బాపు విచారమేటికిక్ ॥ ౨ ॥ ఏనవనిక్ జనించెద దినేశకులంబున వీరలంతమీ । రానిజ తేజముల్ కపులు మేదినిపై జనియింపశేయుడ । వ్వానర శేనతో గదశివానివధించెదనంచునమ్మికల్ । బూనుపు రామమూర్తి మన ఘోషణశేయు విచారమేటికిక్ ॥ ౩ ॥ రవికులమందు పంక్తి రథ రాజకుమారులు లేక చింతచే । నపసమొనర్పయజ్ఞ పురుషత్త్వముదగు పాయసాన్నమి । చ్చివరుసనీవెలందులభుజింపనొనర్పుమటన్న శ్రీరమా । ధవుడగురామమూర్తిక్ మనదాపుగలండు విచారమేటికిక్ ॥ ౪ ॥ తనదుని జాంశ రాముడన దన్నగశేషనిజాంశ లక్ష్మణుం । డనగరథాంగశంఖవిహితాంశములక్ భరతుండుశత్రుసూ । దనుడనధాత్రిలోనటుము దంబున మానవరూపుదాల్చెనం । చినరఘు రామమూర్తిక్ మనచిం

లటు బాపువిచారమేటికిఁ ॥౫॥ నందనుఁడయ్యె శ్రీహరి ఘనంబుగ ధ
న్యులమంచు నాదశే । న్నందనుఁడాన్నృపాంగనలు సర్వజనుల్ విను
తింపనుతలా । నందముతోడ బెంపగ దినంబుదినంబునకంతవృద్ధినిం
పొందినరామమూర్తిఁ మనపోషణసేయ విచారమేటికిఁ ॥౬॥ ఉపన
యనాదిశాస్త్రనియమోచితకృత్యములెల్లతండ్రి దీరుపనువవీతుఁడై
కులగురుఁ డగగొల్పినమస్త్రముల్ । సఫలతనభ్యసించి యనుజ
న్మలుదానొకలీలమెల్గుబల్ । నిపుణుఁడు రామమూర్తిఁ మనలేములు
బాపు విచారమేటికిఁ ॥౭॥ తనదుమఖాంతకాసురుల దండనకై య
లకౌశికుండు రా । మునిదనవెంటనిమ్మనగ ముందల పంక్తిరథుండు
శాంతసే । పునుమదిలోసి ధైర్యమున బొమ్మన నమ్మునితోడ వేగనే
గినఘనరామమూర్తి మనకీడులుబాపు విచారమేటికిఁ ॥౮॥ అనుజుఁడు
లక్ష్మణుండు దననంటిబరాబరివెంటరాగన । మ్మునిపతితోడ నాడదగు
ముచ్చటలాడుచునాంహ్నిపాదుతెల్లను నెరవేర్చుచుఁ వనములన్
మునులఁ గనుచుఁ బ్రమోదతఁ । జనుఘనరామమూర్తిఁ మనజే
టగలండు విచారమేటికిఁ ॥౯॥ ఘోరతతాట్టహాసమున కుంభినిఁ
తిలునట్లు క్రూరతఁ । దారికినడ్డమైనిలుచు తాటకనమ్ముని ధీరునాజ్ఞ
సం । హారమొనర్చెఁ దద్వన విహారుఁడు కాపద బాపుసద్దయా । కారు
ఁడు రామమూర్తిఁ మనకాంతలొసంగు విచారమేటికిఁ ॥౧౦॥ ఘనుడ
వు మేలుమేలనుచు కౌశికుడత్తరిశస్త్రశస్త్రసాధనములొసంగివిద్యో
పముదంబునన మ్ముని యిమ్ముఁ వేగ జేరినయము గాగ । యాగమొనరింప
మిఁకఁ నవరింతునంచుబ । ల్కినఘనరామమూర్తిఁ మనకీడులుబాపు
విచారమేటికిఁ ॥౧౧॥ మంచిదినంబునందు ముని మండలితోన
కౌశికుండు మో । దించి మఖంబొనర్ప దగుదీక్షగొనన్ జెరుపంగన
దుకే । తెంచును బాహుదానవుని దీకొని దారుణబాణమందిమార్దిం
నరామమూర్తిఁ మనదీనతబాపు విచారమేటికిఁ ॥౧౨॥ ఖేచరభూ
చరుల్ బొగడి ఖిన్నతనొందగ నార్భటించిమా । రీచు డెదిర్పనత్తరిమ

పనుజూడుమటంచు ఘోరనా। రాచముబూని వాడటు సగానరి సం
బుధిచెంత ద్రొల్లఁగా। వైచినరామమూర్తి మనవాంఛలోసంగు విచా
రమేటికిఁ ॥ ౧౩ ॥ సరినిత డెంతవాడటు నిశాటులఁగూల్చి భళీభళే
వరే। శ్వరులెవరీ మహాత్మునరి జాలరటంచు మునీంద్రులెల్లవల్ । మ
రుగొనియాడ యాగము సమాప్తిసవిఘ్నముగాఁగఁజూచుప। త్కానెపు
డురామమూర్తిఁ మనకాంక్షలొసంగు విచారమేటికిఁ ॥ ౧౪ ॥ ఇను
మడిమెచ్చికౌశిక మునీంద్రుడు నీకొకమేలొనర్తునా। జనకమహీశు
నింటశివు చాపమునున్నది ద్రుంతువేనియా। తనిసుత సీతయిచ్చెద
వదాయన సంతసమంది తోడనే। గినఘనరామమూర్తిఁ మనకీడులు
బాపు విచారమేటికిఁ ॥ ౧౫ ॥ సురపతిబొందిగౌతముని సుందరిపత్ని
తిశాపబద్ధయై ధరనొక రాతిగాబడిన దానవయింటఁ దనపాదధూళిచే।
త్తరినిగుడించియొప్పటి విధంబున నాతినొసర్చు సద్దయా। పరుడగు
రామమూర్తిఁ మనపాలగలండు విచారమేటికిఁ ॥ ౧౬ ॥ ఇనకులదీప
కుల్ ధశరథేంద్రునిబుత్రులు నీమహాత్ము డీశునివిలునెత్తనోపు నదిఖా
వుడటంచుల కౌశికుండుజె। ప్పినమిథిలాధిపుండుమురిపెంబున బూజలొ
నర్పసంతసిం। చినరామమూర్తిఁమన చింతలుబాపు విచారమేటికిఁ ॥
౧౭ ॥ అమరులు మింటభూమిని నరాళిపు లద్భుతమంది చూడ సం।
భ్రమపడ నావిదేహ నరపాలునిగేహమునందు శంభుచాపముననవలీ
లగాదునిమి పోషను డితండనగా జెలంగుభూరా। రము ఘనరామమూ
ర్తిఁ మనరక్షణచేయు విచారమేటికిఁ ॥ ౧౮ ॥ తిరమతిసంచరింపుము
విదేహమహీపతిపుత్త్రిమానినీ। యురు బలశాలికిచ్చెద వహాధరాదర
కన్యల నీమహాత్మునా। దరులకునిత్తునంచు శుభజంబులరాజ బహూక
రింపసం। బరపదురామమూర్తిఁ మనపాలగలండు విచారమేటికిఁ ॥
౧౯ ॥ జనకుడయోధ్యభర్తరమణు సన్నిధికిశుభవార్తఁ వ్రాసి మీ।
తనయులొప్పంక్తికైదగు ముహూర్తంబున రమ్మని బంపవారుప। చ్చినవరదాశ
కౌశికుని శేవలనమ్మిత్రిలాపురిఁ జనిం। చిన ఘనరామమూర్తిఁ మనచిం

తలుబాపు విచారమేటికిన్ ॥ ౨౦ ॥ గురునకు తల్లిదండ్రులకు గోత్రజ
కోపనమస్కరించిసో। దరులను కౌంగలించి ప్రమదంబున నందరనా
దరించిబా। మరగినవాటనుండియగునట్టి శుభస్థితులెల్లవారికే। ర్పరచి
నరామమూర్తి మనపాలగలండు విచారమేటికిన్ ॥ ౨౧ ॥ మంచిదినం
బునందు జనమాన్యుడు నమిత్రమిథిలాధిపుడుంపుర। మ్మంచుమునిచిబెక్కు
వినయంబుల దోకొనిపోనజాలమో। దించుచుధిన్ధిమిధ్వనులు దిక్కు
ల బిక్కటిలంగ బెండ్లికే। తెంచినరామమూర్తి మనదీనతబాపు
విచారమేటికిన్ ॥ ౨౨ ॥ హారముఖ నిజదారావళులకందగరాని ప
దాబ్జమానరే। శ్వరుడు ముదంబునన్ గడిగి శాస్త్రవిధిన్ వివిధోప
చారముల్। జరిపి స్వభార్యతో సరభసంబున శీతనుదారబోయబల్।
ముకిసిన రామమూర్తి మనమోనమడంచు విచారమేటికిన్ ॥ ౨౩ ॥
మంగళనామునందరిన యమునాసతికిన్ బతియింప నొప్పనా। మ్మంగళనా
ముడైదనరు మంగళుడామె గళంబునన్ దగన్। మంగళసూత్రబం
ధన సమంత్రముగా నొనరించి చాలయు। ప్పొంగెడురామమూర్తి
మనపోషణసేయు విచారమేటికిన్ ॥ ౨౪ ॥ మునుపు ధరామరుల్ నిగ
మముల్ పఠియింప దోరల్ హితుల్ సతుల్। మనములమోదుబైగన
నమర్త్యులు సంతసమందిపువ్వుమ్రొక్షిని గురిపింపభూతనయశీర్షము
నన్ దల్బ్రాలువేస్కబోసినఘన రామమూర్తి మనచింతలుబాపు
విచారమేటికిన్ ॥ ౨౫ ॥ హుతవహునుంచిమంత్రవిధి హోమము
లున్ దగదీర్చియా యురుం। ధతినిస్పృశన్ గనుంగొని దినంబులు
నాల్గు క్రమంబునన్ సము। న్నతిని వివాహకృత్యము లొనర్చిన్ ధరా
తనయానుమోహుడా। చతురుడు రామమూర్తి మనజంటగలండు వి
చారమేటికిన్ ॥ ౨౬ ॥ జనకుడు లక్ష్మణాదులకు సత్కృతులావిధ
మేమొనర్చినె। మ్మనమలరార్గ ముగ్గురుకుమారికలన్ దగదారబోయ
నా। యనుజలకున్ వివాహములు నాయుగదాయని సంతసంబునొం।
దినసుగరామమూర్తి మనదీనతబాపు విచారమేటికిన్ ॥ ౨౭ ॥ జన

కుడుఁ దేరులశ్వములు సామజముల్ దగుదాసదాసికాఁ । గనలుసుధే
నువుల్ వివిధకాంచనభూషణముల్ దుకూలముల్ । ఘనయముతో
కుమారికల వెంబడిగాన రణంబొసంగఁగా । కొనుఘనరామమూర్తి
మనకోరికలిచ్చు విచారమేటికిఁ ॥ ౨౮ ॥ అగణితపుణ్యుఁడై దశరథా
ధిపుడత్తరిదీవరింపఁగా। దగుముదముల్ జెలంగ దనదమ్ములు జానన
భార్యలై జయం।బుగమిధిలేశునానతులు బొందియయోధ్యగృహప్ర
వేశని। ష్ఠగజను రామమూర్తి మనచక్కఁగలందు విచారమేటికిఁ ॥
౨౯ ॥ ఏనవనిఁ జనించి ధరణీశులనెల్ల వధించి పొక్షిచే। బూనితిరామ
నామమిటు బూనగనీకగు నే ఘనుండవై। తేనను గెల్వరాయని యది
చ్ఛభాగఁ వరాముఁ కొనఁ । బూనినరామమూర్తి మనపోషణ శే
యు విచారమేటికిఁ ॥ ౩౦ ॥ ఆపదగల్గెనట్లని భయాకులులై దనవా
రలందరా । జూపనిజూచి హాయనఁగ జాణముచేకొని నన్నుగెల్వ నీ।
వ్రాపుదువే నిరమ్మని మహోన్నతవైష్ణవ తేజమాతనిఁ । జాపినరా
మమూర్తి మనపాలఁగలండు విచారమేటికిఁ ॥ ౩౧ ॥ నాతనయుండు
వీడని మనంబుననవ్విభుతి దేవదేవుడం।చాతరి బంతి తేరులు గలయ్యా
ముదంబలరారఁ శేనలెంతో తగఁగొల్చి బెక్కువినుతుల్ ప్రచరింప
నయోధ్య కేగుబ్ర । ఖ్యాతుడు రామమూర్తి మనకాంతులొసంగు వి
చారమేటికిఁ ॥ ౩౨ ॥ అందముమీర మందిరము నందుప్రవేశమున్నై
జనంబులం। దందనొసంగు కానుకలనందిమనోజసుఖంబులంది రా। నం
దనగూడిదల్లులకు నాయనకందముగా మెలంగునా। నందుడు రామ
మూర్తి మనసమ్మికలిచ్చు విచారమేటికిఁ ॥ ౩౩ ॥ ఎదురు?కింతలేక

## అయోధ్యాకాండ ఆరంభము.

ధరనేలితి నేబహునాళ్లు నీకు నిచ్చెద కని రేపుమంచిది వశిష్ఠుడు చెప్పె
వరీతి నీవుని। సుదతియు దీక్షబూనుమనుచున్ జనకుండు సనక్ష శే
యన । మ్మైదవుడు రామమూర్తి మన మోసముడంచు విచారమేటి
కిఁ ॥ ౩౪ ॥ మందరబోధకేకయకుమారిమనోధవుతోడ రాముసం।

పండగు గానకీయవని భారము నానుతుకీదగున్ నిజం। బందుజేరింతుపా
వేని యనుటంతయు న్నాత్మనెరింగి సమ్మతం। బందినరామమూర్తి మా
నకాపద బాపు విచారమేటికిన్ ॥ ౩౫॥ అమ తు సంతసంబొదవు న
య్యానిజంబులు నిల్చుమేలుగా। తమ్ముడు రాజగున్ సకల తాపసు
లన్ గనగల్గు గానవా। కిమ్మహి నేలు కంటె నిదియే ఘనమంచు దలం
చినమ్మతిన్। నమ్మినరామమూర్తి మనసమ్మకలిచ్చు విచారమే
టికిన్ ॥౩౬॥ వల్లభ నన్నుబాసి వనవాసము నీవరుదేర యుంటనా। కె
ల్లసుఖంబులున్న నివియేటికి వెంటనెవత్తునన్నసం। ఫుల్లదళాక్షి నాజన
క పుత్రిని దోడ్కొనిపోవనాత్మ రం। జిల్లెడు రామమూర్తి మనచిం
తలు బాపు విచారమేటికిన్ ॥ ౩౭ ॥ హా రఘువీర నే నెటుల నాగద
న్విడనాడి కైకయా। తీరొనరించె నావెతలు దీరుటకే చెయుపా
యమంచు నైన్యాకరముల్ వచించెను దనమ్మనుఁ నూరటిలంగ బల్
కుబల్। దీరుడు రామమూర్తి మనదీనత బాపు విచారమేటికిన్ ॥౩౮॥
తల్లుల కెల్లమ్రొక్కి తమతండ్రికి వందనమాచరించిపి। తల్లిమనోభిలా
షముగ దమ్ముడు తోనరుదేర నారివా। రెల్లెడ కైకదుర్గుణము లెల్లగ
ణింప నరణ్యమార్గులై। వెళ్లినరామమూర్తి మనవేధలు బాపు విచా
రమేటికిన్॥ ౩౯॥ వినువని ప్రేమనాగరులు వెంబడి గుంపులుగూడి రా
గనా। క్కొడగని నేనరణ్యమున కేగగ మీరిటు రానదేలనే। గుడునగ
రంబుకింక నుగూర్చి వెతల్ వలదన్న నద్దయా। ల్ముడు ఘనరామమూర్తి
మనతోడుగ లండు విచారమేటికిన్ ॥ ౪౦ ॥ ఓయి సుమంత తేరుగొని
యొయ్యన నీవిక నూరు జేరిమా। నాయనతోడ మాస్థితి వినంబడ జెప్పు
మటంచు నంపియు। న్నాయత నేత్రి కావనము లందు వినోదములెల్ల
జూపుచున్। బోయిన రామమూర్తి మన పోషణ శేయు విచారమే
టికిన్॥ ౪౧ ॥ తనపదమందు బుట్టిన కతంబున శంభు శిరంబు నెక్కె
భా। మినిసకలాఘనాశ నిగమించు ప్రభావమునొందె గంగయై। నసుద
న్నుమూర్త్యుడవుటవలనన్ కడుభక్తి మునింగి జాలమ్రొక్కి నఘనరా

మమూర్తి మనకేడులు బాపు విచారమేటికిన్ ॥ ౨౨ ॥ ఆనదితీరవాహ
కుడు నౌగుహుఁడెంతయు సంతసించిన । స్నానమొనర్చి నైకకతనంబున
మీరలశిప్రియాసుతై । కానలకేగ నేలజనగానిది బూర్వకృతంబులన్న
నుఙ్ఞానుడు రామమూర్తి మనజంటగలండు విచారమేటికిన్ ॥ ౨౩ ॥
పూజలుజేసి యాశబరి పుంగవు డానదిదాయొసర్పనం । భోజదళాక్షి
తోమరల బోవుచు ముందొక డప్పులఁభర । ద్వాజమునీంద్రపుంగ
వుని వాసమెరింగి జెలంగి వేగనం । దేజను రామమూర్తి మనదీనత
బాపు విచారమేటికిన్ ॥ ౨౪ ॥ అతిపడుగంగ చావక యథార్థపు
ముచ్చటలెల్లజెప్పి యం । దతిథివిధుల్ గ్రహించి వినయంబున దామ
తనిన్ నుతించిన । మ్మతినటవల్లిఁ ముందుగల మానులనందరి జూ
చుసద్గుణా । న్వితుడగు రామమూర్తి మనవేధలు బాపు విచారమేటి
కిన్ ॥ ౨౫ ॥ ప్రాకటరామనామజప పారగతన్ విగతాఘుడైన వా
ల్మీకిని జేరి మ్రొక్కి తనమేలెరిగించుచు చిత్రకూటమున్ । గైకొనియు
చ్చటన్ నిలువగాదగునంచు వసించుసద్గుణ । శ్లోకుడు రామమూర్తి
మనజోడుగలండు విచారమేటికిన్ ॥ ౨౬ ॥ ధరతనయాపయోధర ము
దగ్రత జీరినకాకరాక్షసున్ । శరమునవేయబో నతడు స్వామిహా రే
ననుగావవేదయా । పరశరణన్న నాతని కృపామతి మన్ననలాచరిం
చున । త్కరుణుడు రామమూర్తి మనకాంక్షలొసంగు విచారమేటికిన్ ॥
౨౭ ॥ రాముడులేనియీ సకలరాజ్యసుఖంబు లికేటికంచు నం । తో
మది రోశికైకజుడు దోసలశత్రువిఘాతి యాదిగా । నామెయిదన్ను
జూపి నరుదంచుచు రానరుదందుసద్గుణ । స్తోముడు రామమూర్తి మ
నస్తోషుగలండు విచారమేటికిన్ ॥ ౨౮ ॥ భక్తిదలంచి తల్లులకు పాద
సరోజములందు మ్రొక్కెను । వ్యక్తత నావసిష్ఠునకు వందనముల్ ద
గబెట్టి దమ్ములన్ । రక్తిని కౌంగలించి వివరంబున నందర నాదరించు
బల్ । యుక్తుడు రామమూర్తి మనయుక్తగలండు విచారమేటికిన్ ॥
౨౯ ॥ జనకుడు మిమ్ము బాసి విడజాలని దుఃఖమునన్ మునింగి గ్రా

క్కున నమరేంద్రలోకమునకుఁ జనెనన్న సహాయుటంచును। మ్మన మున చింతజేసి నియమంబులఁ శాస్త్రవిధుల్ పొసంగను। ఘనఘనరామమూర్తి మనపీడలుబాపు విచారమేటికిఁ ॥ ౧౦ ॥ మనకుల పూర్వులందరు క్రమంబుననేలు నయోధ్యఁ జేరి శోభనమలరార రాజ్య పరిపాలన శేయుమటంచు చాలమన్ననమధురోపమాన వచనంబుల నైకకుమారుఁ బోవఁజె। ఘనఘన రామమూర్తి మనపీడలుబాపు విచారమేటికిఁ ॥ ౧౧ ॥ భరతుఁడు నీపదాబ్జములు బాశిపురంబున కేగనన్న న। త్తరి గురుఁడానతిచ్చిన విధంబున పాదుకలిచ్చి సద్గుణా। కరయిక బొమ్మటంచు బహుగా వినయంబొనరించు సద్దయా । వరుఁడగు రామమూర్తి మనపాలగలండు విచారమేటికిఁ॥ ౧౨॥ చిత్రవిచిత్రమైన వనచిహ్నలు జూచుచు లక్ష్మణుండుభూ। పుత్రియు వెంటరాగనట బోవుచు నొక్కెడ మ్రోలనున్నన। య్యత్రిమునీంద్రపుంగవు నిజాశ్రమముఁ దగఁ జేరుసన్నుని । స్తోత్రుఁడు రామమూర్తి మనతోడుగలండు విచారమేటికిఁ॥ ౧౩ ॥ అతిశయభక్తినత్రి చరణాంబుజంబుల మ్రొక్కి మౌనిచే। నతిథివిధుల్ గ్రహించి జనకాత్మజ కాభరణంబు లామహా। వ్రతుసతి యీయఁగాఁగొని వనంబులనింక చరించువేడ్కనుద్ధతిఁజను రామమూర్తి మనజంటగలండు విచారమే

## ఆరణ్యకాండ ప్రారంభము.

టికిఁ॥ ౧౪॥ పుడమివడంక ఖేచరులు భూచరులద్భుతమంద పెక్కుడు। దుడుకు విరాధుఁడార్భటముతో నవనీసుత నట్టెబట్టి కాఁ। రడవుల బారఘోర విశిఖావళిచే జననీకభీతిఁజూ। పెడుఘనరామమూర్తిమన పీడలుబాపు విచారమేటికిఁ ॥ ౧౫ ॥ అతిశయకోపరౌద్రదనుజుఁ డత్తరి శీతనుడించిసోదరా । న్వితముగ దన్నుబట్టి పృథివీధరమోయనులీలనేలపై। జతికెలగూల్చియాతనికి శాపవిమోచనమాచరించుయో । చితుఁడగు రామమూర్తిమన చింతలుబాపు విచారమేటికిఁ ॥ ౧౬॥ అటఁజని కుంభసంభవమహా మునిసన్నిధిఁ జేరి మ్రొక్కి ముచ్చట లెరిగించియా

ఘను వశేంబుసముందటనున్న గౌతమీ । తటమహిమం బెఱింగి ప్ర
మదంబునసందరు డెంచుకార్యసం । ఘటనుడు రామమూర్తి మనకార్య
ములిచ్చువిచారమేటికిన్ ॥ ౫౭ ॥ పావనమైజగంబులనుపర్వనదీనమ
మైజెలంగుగో । దావరిపొంత పంచవటిదాపునదామొకపర్ణశాలమే ।
థావిధిగట్టిదీక్షయగు దాకనివాసమొనర్చబూనున । ద్భావుడు రామ
మూర్తి మనపాలగలండు విచారమేటికిన్ ॥ ౫౮ ॥ అనుజుడు శేవసేయ
జనకాత్మజతో ననిశంబునావనం । బునవిహరింపుచున్ పలలముల్ ఫ
లముల్ భుజియింపుచున్ యథే । చ్ఛనునదియే యయోధ్యయను చం
దముబల్ సుఖలీలగావసిం । చినఘనరామమూర్తి మనచింతలుబాపువి
చారమేటికిన్ ॥ ౫౯ ॥ ఒకదినమందురావణ సహోదరియందఱు డెం
దిపుష్పసాయకసుఖభ్రాంతయై కడునయంబుభయంబులవేడసమ్మతిం ।
పకమదిరోశిలక్ష్మణుని పాలికిబొమ్మని మాయబన్నసా । ధకుడగురా
మమూర్తిమనదాపుగలండు విచారమేటికిన్ ॥ ౬౦ ॥ నినుగనజాలనం
చు నపసీనుత పైకెరుదెంచుదానవాం । గనదలించికర్ణములు నాశిక
మున్ విదళించుమంచుత । మ్ముసళౌకన్నైగ గాచెలిపి మొండెముగాదరి
గించుమిష్టఘు । దనుడగురామమూర్తి మనచెంటగలండువిచారమేటి
కిన్ ॥ ౬౧ ॥ ఖరుడునుదూషణుండును [illegible] బడినాల్గువేల
దు । ర్వారదనుజుల్ మహోత్కటము గానికిన్ జనుదేర ఘోరసం । గ
రమొనరించి చెక్కు విశిఖంబుల్లసుక్కడగించుమించునే । ర్పరియగు
రామమూర్తిమనపాలగలండు విచారమేటికిన్ ॥ ౬౨ ॥ కనకకురంగరూ
పముటు గైకొనియుందరు దేరుదుష్టుడై । త్యునిగనిముందుగా గలవిధుల్
మదినెంచి సతిన్ తిరోహితం । బొనరించిమాయసీతనటనుంచి ప్రమో
దముగా జెలంగుయో । చనగలరామమూర్తిమనచక్కగలండు విచార
మేటికిన్ ॥ ౬౩ ॥ ఆయలనాగ హేమమయ [illegible] రాణనా ।
థాయదినాకు దెమ్మనిపదంబులపైబడి జాలిగావగల్ । చేయువరాన్ ప్ర
పూర్ణమతి చెచ్చెరదెచ్చెదనంచుదానిచే । బోయినరామమూర్తిమనపో

షణ శేయు విచారమేటికిన్ ॥ ౬౪ ॥ దొరుకక నామృగంబు బహుదూ
రముగాజనుదేరవెంటనే। మరక రయంబునన్ జని యమర్త్యవిరోధు
నిగానెరింగియు। త్రికటినోగ్రసాయకముదగ్రతబూని విధించుమృష్టసం।
హారుడగురామమూర్తిమనకాపద బాపువిచారమేటికిన్ ॥ ౬౫ ॥ ఎదుర
గుతమ్మునిన్ గని మహీసుతనొంటరినుంచిరాగనో । ప్పదుపదుమంచుదీ
ప్రగతి పంచవటిం దగజేరిసీతలే। నిదియిలుజూచి హాయనియనేక వె
తల్ దలపోసి యాసతిం । వెదకిన రామమూర్తి మనవేధలుబాపు
విచారమేటికిం ॥ ౬౬ ॥ పతితుడురావణుండు చరబట్టిమహీజను గొం
చుబోగనా। సతియడలంగ నడ్డపడి శక్తిదొలంగి సురారిపోటుచే। క్షితి
బటు నజ్జటాయువును జేరిసమగ్రముగా తదీయసం । స్థితివిను రామ
మూర్తిం మనదీనతబాపువిచారమేటికిం ॥ ౬౭ ॥ సవినయవాక్యముల్
బలికి స్వామిహా రేయని మ్రొక్కియజ్జటా। యువుమృతుడైన కాలనియ
మోచిత కృత్యము లాచరించిమ । కుక్కవసకలామనోత్తములకుంగ
నరాని పదంబొసంగుప్రా। భవుడగు రామమూర్తిం మనపాలగలండు
విచారమేటికిం ॥ ౬౮ ॥ చనిచని యాకబంధునకు శాపవిమోచనమా
చరించికో । రినవరమిచ్చిముందు శబరిం కరుణించి క్రమంబునంథ
రా। తనయను జాడలారయుచు తమ్మునితో నరుదేరవేగనే।గినఘన
రామమూర్తిం మనకీడులుబాపు విచారమేటికిం ॥ ౬౯ ॥ పనజహి

## కిష్కింధాకాండ ప్రారంభము.

తాత్మజుండు తనవైరులుగా నెదభీతినొందిన । య్యానసనిలాత్మజుంబ
నుప నాకపియుం దఱుడెంచి సన్నుదం । బునవినుతించిమ్రొక్కిన ప్ర
మోదత దీవెనలిచ్చి చాలమె । చ్చినఘన రామమూర్తి మనచింత
లుబాపు విచారమేటికిం ॥ ౭౦ ॥ ఆరవినందనాప్త సుగుణాళికిసంతస
మంది ముచ్చటే। మారక దెల్పి యారవికుమారుని ముచ్చటెరింగి చె
ల్మిగా। గోరుచు ఋష్యమూకమునకుం హనుమంతుని వెంట దంట
గా। జేరిన రామమూర్తిం మనచింతలుబాపు విచారమేటికిం ॥ ౭౧ ॥

అరవిజుండుభక్తి చరణాంబురుహంబుల మ్రొక్క మక్కువన్। గార
వమాచరించి తనకౌఁగిట జేర్చుచు నీకువేగనీ। వారనురాజ్యమున్
బహుముదంబులు గూర్చెదనంచు దుఃఖముల్। దీరుచు రామమూర్తిని
మనదీనతబాపు విచారమేటికిన్ ॥౭౨॥ జనకసుతన్ జెరన్ గొని నిశా
చరుడేగ మహీజనెమ్మనం। బునవెతగుందివైచు మణిభూషణముల్ క
పివీరులీయుహా। యనివిలకించి తోయజదళాక్షిని దల్చి మరింతచిం
తజే। సినఘునరామమూర్తిని మనచింతలుబాపు విచారమేటికిన్ ॥౭౩॥
వాలివధించుదుందుభి శవంబచటన్ బడియున్న కాలిపైన్। వ్రేలుసజి
వ్వెత్తాళ ఫలవృక్షము లేడిటి నొక్కతూపునన్। గూలిచి సూర్యనం
దనునకున్ తనశక్తి తెరుంగ శేయునం। శీలుడు రామమూర్తిమన
చింతలుబాపు విచారమేటికిన్ ॥౭౪॥ ఇనసుతకాలయాపన మికేటికి
నీవల వాలితోడబో। రొనరుపరమ్ము తెమ్మసమయోచితమున్ దిల
కించివానిగ్ర। న్ననవధియింతునంచు రవినందను నాకపిరాజుపాలికిన్।
గొనిచను రామమూర్తి మనకోరికలిచ్చువిచారమేటికిన్ ॥౭౫॥ అ
తులబలాఢ్యులా శతమఖాత్మజుడంబురుహాప్తపుత్రుడు। ద్ధతిహారియు
గ్రమైయను విధంబున ఢీకొని బోరొనర్పవా। లితనువునంట నూటి
గశిలీముఖమున్ నిగుడించుజాలయో। చితుడగురామమూర్తి మన
చింతలుబాపు విచారమేటికిన్ ॥౭౬॥ శరమునసేలగూలి పరుషంబు
లు బల్కు బలాదిసూతిడ। గ్గరకరుదెంచి తెల్విగలుగన్ బహుబోధ
లొనర్చి దారకా। సరణి సుబోధలున్ నెరిపి సద్గతి కాతనిబుచ్చు సద్ద
యా। పరుడగు రామమూర్తి మనపాలగలండు విచారమేటికిన్ ॥౭౭॥
కపికులరాజ్యసంపదకు కంజహితాత్మజు రాజు జేశిస। త్కృపబురికంపివర్ష
బుతుంది రెడునాటికి సీతజాడదే। నుపములుగల్గుసాహస బలోన్నతు
లన్ గొనిరమ్మటంచుదీ। క్షపలుకు రామమూర్తి మనకాంక్షలొసంగు
విచారమేటికిన్ ॥౭౮॥ అనిశము నెమ్మనంబున ధరాత్మజపై విరహాళి
గుండెలో। దనుపమభక్తియుక్తి వినయంబులనాదరణంబొనర్పలె। క్క

నడివసంబులో కోట్యక యుగంబుబలెక్షణ కాలమొల్లబు । ఛిన్నఘన
రామమూర్తి మన చింతలు బాపువిచారమేటికిక్ ॥ ౭౯॥ ఇనతనయు
డు రాకడ కోకించుక మేరనతిక్రమింపనె వ్యాతము నసంతసంబావవ సూ
నినులక్ దగగూడియాదినా । నెనోవునమిాదనచ్చటికి నీవిపుడేజను
మంచుదమ్మునిక్ । బనిపిన రామమూర్తి మన హాలగలంబువిచారమేటి
కిక్ ॥ ౮౦ ॥ మిత్రతనూజుకద్యోదను మిత్రకనుమారునిగూడికేసరి ।
పుత్రకులాదిశాఖచరులు పొంతదగక్ గొనియాడనేగిభూ । పుత్రికెకెూడ
నంపదన భోగముననున్న సశేయుభక్తన ॥ మిత్రుడురామమూర్తిమ
నమేలొనగూర్చువిచారమేటికిక్ ॥ ౮౧॥ కనకనగేంద్రతుల్యులన గా
దగుబెక్కుసహస్రకోట్లకా । వనచరసేనలక్ గని మనంబుననద్భుత
మందిభానుసూ । నుననిసుతించిశీతసుగనుం గొనవోలుమటంచునా
నతిచ్ఛిన్నఘనరామమూర్తిమన చింతలుబాపువిచారమేటికిక్ ॥౮౨॥
అతడినసద్గుణాన్వితుమనా హానుమంతునిచంతజేరియా । జాతనుజూచి
రమ్మనివెనక్ దనయుంగరమానవాలుగా । బ్రీతినొసంగియాఘనుని
పెద్దరికంబానరించుసద్దయా । పేతుడురామమూర్తి మన పీడలుబా
పువిచారమేటికిక్ ॥ ౮౩ ॥ అతడటులేగి విఘ్నముల నంటకరావణు

## సుందరకాండ ఆరంభము.

లంకలోనభూ । సుతజూడగాంచి దానవుల స్రుక్కడగించిపురిన్ దహిం
చివచ్చితినని వచ్చికోమలి వచించువిధం బెరుగింపనంతనా । న్వితుడగు
రామమూర్తిమన పేదలుబాపువిచారమేటికిక్ ॥ ౮౪ ॥ అనతిచరిత్రము
ద్రికరయంబున నాతడొసంగమెచ్చికా । బానసికౌంగలించివెన భానుజు
కౌంగిటజేర్చినీమవిశ్వాసము మేలుమేలబల జాడతెరింగితిసంచుమన్న
నల్ । జేసిన రామమూర్తిమన చింతలుబాపువిచారమేటికిన్ ॥ ౮౫ ॥

## యుద్ధకాండ ఆరంభము.

అనుపమశూరులకొ తన యాంగదనీలసుషేణజాంబవ । త్పవనగవాక్ష
మైందగజ తారసుమిత్రసునాథవాయుసం । దనముఖకోట్లసంఖ్య

లవ నాటులకో సమరాభిభోరనే । రఘునరరామమూర్తిమన కీడులుబా
పువిచారమేటికిన్ ॥ ౭౬ ॥ అలదశకంఠరానుజుడు నన్నకుబుద్ధులునె
ప్పబోయిన । న్నులబడిదన్ను జేరు మనసున్ దయసేయుమటంచు మ్రొ
క్కగా । చెలిమివహించినిన్ను ప్రభుఁ జేసెదలంకకటన్న సద్దయా । జల
నిధిరామమూర్తిమన జంటగలండువిచారమేటికిన్ ॥ ౭౭ ॥ తోయధి
చెంతజేరుతరి తోయధిమెచ్చుచునుబ్బ క్రొవ్వసి । తోయధినింకసేయు
దని దొడ్డవడిన్ శరమూనవీనతన్ । తోయధిపాహిపాహియన తోయ
ధినిన్ కరుణించుసద్దయా । తోయధిరామమూర్తిమన తోడుగలండువి
చారమేటికిన్ ॥ ౭౮ ॥ ఆతరిబార్వతీరమణు నచ్చుటవేడ్క ప్రతిష్ఠజేసి
ప్రభు । ఖ్యాతిసమస్తవానర సహాయమునన్ నలుచేతనబ్ధిపై । సేతువుగ
ట్టబంచికపి సేనలతోనదిదాటునద్గుణో । పేతుడు రామమూర్తిమనపీడ
లుబాపువిచారమేటికిన్ ॥ ౭౯ ॥ అంతసువేలభూధరము నందొకవిం
తగచెంతనుండిహా । స్వంతుడుజూపలంకసునమస్తనిశాటులజూచియా
త్మనో । క్కింతవిచారముల్ దమరల నేమిదిలక్ష్యమటంచుచున్ । మంతుమరా
మమూర్తి మనమంచిదలంచు విచారమేటికిన్ ॥ ౮౦ ॥ అమరవిరోధి
చెంత కమరాధిపపుత్రునిముందు రాయభారమునకునంపి వాడటు
ధరాసుత నిచ్చుటకొప్పకున్న కౌద్రము దసరారశయ్యామికధర్మమై
గానెదనెంచు క్షాత్రధర్మముగల రామమూర్తి మనరక్షణశేయు
విచారమేటికిన్ ॥ ౮౧ ॥ ఘనబలసాధనల్ దనర గానదమారిసురారిసే
నలన్ । దునుముడటంచు వానరుల తోశలవిచ్చి సుమిత్రపుత్రునా
ట్లనెబురిగొల్పి బెక్కుబలులన్ సమరోర్విబెనంగిదావధిం । చినఘన
రామమూర్తి మనచింతలుబాపు విచారమేటికిన్ ॥ ౮౨ ॥ ఘనము
లడాగి కన్నులకు గానగరాక దశాననాత్మజుం । డనిమొననాగపాశ
ముల నందరి బంధనశేయ పన్నగా । శనునటుదలంచి దన్మహిమసర్ప
ములన్ విదళించి మేలుగై । కొనురఘురామమూర్తి మన కోరికలి
చ్చు విచారమేటికిన్ ॥ ౮౩ ॥ లక్ష్మి కేల నేడెకపులన్ నరులన్ బోరి

గాంచుమంచు ఘూ। ప్రమాక్షుడ కంపచుండల బ్రహ్మాస్త్రముఖుల్ బహు
కోట్లువేర్పగా। నక్షయభంజనాంగ దనలాదులచే సమయింపసేయు
కోపాటోపు రామమూర్తి మన కాపదబాపు విచారమేటికిన్ ॥౯౪॥
వాలిసుతాదిమర్కటుల వల్ల మహామహశూరులౌజులన్। గూలుట
కల్గి రావణుడు ఘోరతరాభటిగా నెదిర్చవా। తూలము మేఘ
ముల్ బరవ దోలువిధంబుగలించు ప్రౌఢశా। దూలుడు రామమూ
ర్తి మన తోడుగలండు విచారమేటికిన్ ॥౯౫॥ చండతరార్భటుల్
జెలగ శైలచరాళిని ద్రింగుచున్ మహో। ద్దండుడు కుంభకర్ణుడటు
దార్కొని బోరొనరింప ఘోరకో। దండము నెత్తి యూఖలుని తక్షణ
మాత్రమె ద్రుంచు శౌర్యద। క్షుండగు రామమూర్తి మనజోడుగ
లండు విచారమేటికిన్ ॥౯౬॥ అంతదశాననాజ్ఞ నుసరాంతకు డాత
నిసోదరుండు దే। వాంతకు డింక బెక్కులుమహా హావదక్షులుధిక్క
రింపన। నంతకముఖ్యవానరుల నంపి సురాదుల ద్రుంపసేయుధీమం
తుడు రామమూర్తి మనమంచిదలంచు విచారమేటికిన్ ॥౯౭॥ కష్ట
వహించి ప్రౌఢుడతి కాయుడు వీడతికాయుడేనన్। లక్షలకోట్లరా
క్షసబలంబులతో నని కేగవేగని। గ్లక్షత వారినందరను లక్ష్మణుచే నని
గూలజేయుబల్। దీక్షుడు రామమూర్తి మన దీనత బాపువిచారమే
టికిన్ ॥౯౮॥ అనుపమశూరుడింద్ర జితుడత్తరి దెబ్బలడంపవాయు
నం। దనుడటు దెచ్చునౌషధమునన్ దగదేరి దినేంద్రసూనుయోధు
నగొని విడుగాల్చుటకు శైలచరావళికెల్ల నాజ్ఞలి। చ్చినఘన రామ
మూర్తి మనచింతలు బాపు విచారమేటికిన్ ॥౯౯॥ అనిరవానరా
ధముల నంతరిమింగెడ మంచుకుంభక। ర్ణునిదనయుల్ మహాబలవతు
ల్ జనుదేర సమీరజార్కనం। దనముఖ మర్కటాళివలనన్ హతజీ
వులుగా నొనర్పజే। శినఘన రామమూర్తి మనచింతలు బాపు విచా
రమేటికిన్ ॥౧౦౦॥ ఖరదనుజాత్మజుండు బహుగాదనుజుల్ దనవెంట
నంటపా। నరులను దాకిమోహార మొనర్చుచుహస్తశలీల ఘోర

శా॥ పురముల గుప్పితద్దళ సమున్నత వాంఛలు నీ వధించునే। ద్యుతి యగు రామమూర్తి మన పాలగలండు విచారమేటికిన్ ॥౧౦౧॥ హాహా యని మొనర్చియగ్ని ని మహాహాస్త్ర శక్తి త్రిశూలమున్ గ్రహించి చూ। ర్ణ్వామర ధాట్సితుండగ చరావళి నారటబుచ్చు దక్షణం। బా మెయి కృత్తిమంబడచి యాతని భంగి మొనర్చు సద్గుణ। స్తోమ యుతరామమూర్తి మన తోడుగలండు విచారమేటికిన్ ॥౧౦౨॥ జానకి బోలె వేరొనొక దాన నిరూపణ జేసి శక్రజి। త్తానలినాక్షి వినా దునుమ నాత్మ ననేక తలంపు లూరగా। నా నిజమంతయున్ దెలిసి [illegible] భళా [illegible] సమంచు ధైర్యమున్। బూనిన రామమూర్తి మన పోషణ శేయు విచారమేటికిన్ ॥౧౦౩॥ మరల సతంబు ఘోనర్చు నియమంబు సమాప్తి నొనర్పనీకనె। త్తేరి జెరుపంగ బంచి తన తమ్మునికిన్ శలవిచ్చి ఘోరసంగరము న నామహాత్మ్యు వలనన్ ఘననాదుని జంపజేయునే। ద్వరియగు రామమూర్తి మన పాలగలండు విచారమేటికిన్ ॥౧౦౪॥ కోదుకు రణంబులో దెగుటకున్ దశకంఠు డనేకభంగులన్। మిడికి మహాపరాక్రమము మేతుల బెక్కుల నంపనంత నొ। క్కడె యెదిరించి ఘోర విశిఖంబుల పాలొనరించు శౌర్యద। క్షుడు ఘన రామమూర్తి మన జోడుగలండు విచారమేటికిన్ ॥౧౦౫॥ మూలబలంబులిట్లు సహమూలముగా హతమైన బెక్కుడై। త్యాలి నుతింప గ్రూరత దశాననుడాల మొనర్చు నత్తరిన్। వాలిసుతాదిమర్కటుల వల్ల సుపార్శ్వముఖాది యోధులన్। గూలుచు రామమూర్తి మన కోరికలిచ్చు విచారమేటికిన్ ॥౧౦౬॥ ఘనమగు శక్తిబూని దశకంఠుడు లక్ష్మణు నేసి మూర్ఛపా। లొనరుప నాత్మ సంశయము నొందుచు ధైర్యస్వభావలంబుడై। యనిమిషవైరి నప్పుడత శరాంబుధి ముంచి యదల్చు మించు సా। ధనగల రామమూర్తి మన జంటగలండు విచారమేటికిన్ ॥౧౦౭॥ ధరణి విభేష్టుడై బడిన తమ్ముని కౌంగిట జేర్చి హాహా। దరనిను బాసినే నెటుల తా బొదు దుఃఖపయోధి దాటనే। దరియిక నాకటంచు [illegible] దైన్యతిమా

నవ్వుగాఁబోరిరి బోరిరి । బోరలిన రామమూర్తిమన పోషణ శేయువి
చారమేటికిరి॥ ౧౦౮॥ అధికబలుండు కేసరిప్రియాత్మజుడత్తరి వేగనే
గియా । పథములఁగొండదెచ్చినవెసఁ బరిశీలతనాసుషేణుఁడా। పథ
మొకటీసానిద్రవిడు చందముగానసుజుండు లేవసమ్ముదపడు రామమూ
ర్తిమన మోసముదీర్చువిచారమేటికిరి॥ ౧౦౯॥ అలసులందు
గుట కార్యనసుజ్ఞదశాననుండు బా । తాలమునందు హైహామని
తంబొనరించుటెరింగి దానిని । ర్మాలమొనర్చవానర సమూహములన్
బసిపించియుక్తిసం । శీలుడు రామమూర్తిమన చింతలుబాపువిచార
మేటికిరి॥ ౧౧౦॥ వీరుసుఖద్గరోముసును వృశ్చికరోముడు సర్పరోము
డున్ । వారకనగ్నివర్ణుడిటు వంటిబలాఢ్యులనేకులంటిరా । గోరిత్రృతీ
యయుద్ధమునకున్ జనుదేరుదశాస్యతోసనిన్ । దూరినరామమూ
ర్తిమన తోడుగలండువిచారమేటికిరి॥ ౧౧౧॥ అన్నివిధంబునన్ బహు
తరాగ్రహులై సమరోర్విఘోరబా । గ్నులకగ్నివర్ణప్రముఖాదుల
నాహుతులిచ్చిరదక్కుడై । త్యాగ్నులడంప నంగదముఖాంబువులన్ వె
సజల్లుసాహసా । స్వగ్నుడు రామమూర్తిమన మంచివలంచువిచార
మేటికిరి॥ ౧౧౨॥ ఇకసమయించు వేగదను జేంద్రునటంచను సాంజ్ఞస
ర్వసా । యకసముదాయయుక్తమగు నాత్మరథంబును రేంద్రుడుంపద
క్కకనదినెక్కినానిసముఖంబున మోహరమాచరించుసా। గు
రామమూర్తిమన దంటగలండువిచారమేటికిరి॥ ౧౧౩॥ ధీరుడు రావ
ణుండుబహు తీవ్రశిలీముఖముల్ నిగుడ్పనే । మారకతత్తదహామగు
మాకుశరంబులచేనడంచివ్వ । త్రాదివిరోధిపై బహు విధాస్త్రశతముల్
గురిపించుప్రౌఢవ్యా । పాయడు రామమూర్తిమన పాలగలండువిచార
మేటికిన్॥ ౧౧౪॥ మరిమరిబోరిసంభభవ మానియనుజ్ఞననేకభక్తిణా।
స్కురునకుమ్రొక్కియాఘుడు ప్రసాదమునన్ దనుజేంద్రునౌదలల్ త
రములు పెక్కులద్భుతమగా లిదలించి జెలంగుమించునే । ర్వరితుడగ్ను
రామమూర్తిమన ప్రాపుగలండువిచారమేటికిన్ ॥ ౧౧౫ ॥ ధనుజాని

తబ్బృందము లుదగ్రతదా దునుమాడ వెంటవెంటనె మొలువంగ నెవ్వ
నమునన్ కడునచ్చెరువందివానినా । భినియమృతంబు నుంచుట విభీష
ణుచేవిని దానిబాయజే । శినఘన రామమూర్తి మన చింతలు బాపు వి
చారమేటికిన్॥ ౧౧౬॥ అమరులకుంటనద్భుతము నందివిరుల్ గురిపిం
పనెల్లలో । కములకు మేల్ జనింపదన కష్టనిజంబను సింపనబ్జజా। స్త్రు
ముఖునమై వహింపసమ రంబున రావణునిన్ వధింపుదు । ర్ధమనుమరా
మమూర్తి మన దంటగలండు విచారమేటికిన్॥ ౧౧౭॥ ఆదనుజేంద్రుడి
ట్లుహాత మాటకు హాయనుచున్ బ్రయోగనల్ । సోదరుడున్ బయింబ
డచు శోకిలనూరటబుచ్చి బ్రేతకై । గాదగ సత్క్రియల్ క్రమముగా
నొనరింపను సద్భుసర్వము । ర్యాదుడు రామమూర్తి మన రక్షణ శేయు
విచారమేటికిన్॥ ౧౧౮॥ మునుపభయంబొసంగుట నమోఘముగా క
వులెల్ల సంతసం। బునగొని యూడరాక్షస ప్రభుత్వము కాదశకంధరాను
జున్ । ఘనముగ నిల్పి పట్టణము గట్టస మోదరు నంపుసద్దయా । వస
నిధి రామమూర్తి మన వారలలో సంగు విచారమేటికిన్॥ ౧౧౯॥ దాన
వరాజ్యలక్ష్మికి ముదంబున దావిభుడౌట సంతసాం । భోనిధినోలలాడిగు
ణభూషణుడైన విభీషణుడు డెంతయో నయముక్తివాక్యముల తో
బ్రస్తుతింపబహూకరింపున । న్నానుపు రామమూర్తి మన మంచిదలంచు
విచారమేటికిన్॥ ౧౨౦॥ ఆదనుజాధిపుం బ్రియ మారనొసంగి విభూ
షణావళుల్ । దాధరియింపగూడసి తలంపున మాతలికిన్ దినేంద్రపు ।
త్రాదులకిచ్చి మిక్కిలి దయామతి మన్ననశేయు పెక్కుమా। ర్యాదుడు
రామమూర్తి మన రక్షణశేయు విచారమేటికిన్॥ ౧౨౧॥ తలచు తలంపు
దీరెనిక దానవనాథు హుగూల తమోఘభయం । బులుకె చతేరెనంఘభయ
ముల్ వినుపింపగ సంప్రభంగిమా । తలివిరయు బున్ సుర రథంబును
గొంచమ హేంద్రుడు జేరబో । బలికి రామమూర్తి మన పాలగలండు విచార
మేటికిన్॥ ౧౨౨॥ జనకజ నస్త్రుణావళివి చక్షుణాగ జగముల్ నుతింప

గ్నినిజాంకంబుచినాకధవ నీరజగర్భహరాదివేల్పులై । ల్లను గొనియాడ
సంతసము లర్పుయథావిధినామెఁగూడి వేఁల్ । ఘనఘన రామమూర్తిమన
కాంతులొసంగు విచారమేటికిన్ ॥ ౧౨౩॥ తననిజరాజధానికి ముదంబు
న జేరకు బేరతృప్త్వకం। బునదను జేంద్రవానర సమూహముతోడగ నెక్కి
ధారుణీ । తనయకుమార్గమందలి విధంబులు జూపుచు శ్రీఘ్రలీలనే।ఘన
ఘనరామమూర్తిమన కీడులుబాపువిచారమేటికిన్॥ ౧౨౪॥ మునివరులేక
పీంద్రులు సమానినులైజనుదేరనామునం । బునకిదిమోదమానను చు
భూసుతబల్క బ్రమోదమందియ । ల్లనె శిలవిచ్చివానరలలాములరా
నోసరింపుసద్దయా। వననిధిరామమూర్తిమన వాంఛలొసంగువిచారమే
టికిన్॥ ౧౨౫॥ ఆజనుదారిలోన బ్రియమారనుతించి మునీంద్రుడౌ భర।
ద్వాజుమువిందొనర్పపరివారముతో సుఖలీలనాదినం। బాజటిలేంద్రు
మందిరము నందువసించును దారమానసాం । భోజుడు రామమూర్తిమను
సపోషణ జేయువిచారమేటికిన్॥ ౧౨౬॥ తనవనవాసదీక్షను మితంబు
చతుర్దశవత్సరంబులా। దినమునకొంటకాతురమతిన్ భరతుం డెటులో
నాకోయటం । చనిమదినెంచిముందర రయంబున వాయుజునంపు జాల
జాలరో। చనగలరామమూర్తిమనచక్కగలంచువిచారమేటికిన్ ॥౧౨౭॥
వినయవిధేయవృత్తిముని వీడున కుంబ్రణమిల్లియాజ్ఞగై । కొనియటు
జాహ్నవిన్ గడచి గోరిగుహాలున్ గరుణించియాయడో । ధ్యనుగనినం
తన బొదవ నందరికిన్ దగజూపుచిట్టులే । ఘనఘనరామమూర్తి మనకీ
డులుబాపువిచారమేటికిన్॥ ౧౨౮॥ సరభసవార్ధి దేలిగుణసాగరుడా భ
రతుండునాత్మసో । దరపరివారవైభవయుతంబుగ దానను కేగిపాద
పం । కరుహములందుమ్రొక్కలిడ గానదయామతినాదరించుచునే।ర్ప
రియగురామమూర్తిమన పాలగలంచువిచారమేటికిన్॥౧౨౯॥ అతిశయ
భక్తితల్లులపదాంబురుహంబుల। మ్రొక్కియాయరుంధతియుతుడౌవ
సిష్ఠునకు వందన మొనరించ [illegible] । [illegible]

యోక్తులొసర్చుసద్గుణా । న్వితుడగు రామమూర్తి మన వేధలు బాపువి
చారమేటికిన్ ॥౧౩౦॥ ధనపతిపుష్పకంబునకు నుదారతనాజ్ఞ లొసంగి
దమ్ముడుం । డిననిలయంబు జేరినవి నీతుడునాభరతుండువిూరలిం కను
దగు రాజచిహ్నములు గైకొనుడంచు నుతింపనట్లుగై । కొనుఘనరామ
మూర్తిమనకోరికలిచ్చువిచారమేటికిన్ ॥౧౩౧॥ మంగళస్నానభూషణ
సమన్వితులందరిగానొనర్చి దా । మంగళస్నానమాడియనమానదుకూల
విభూషణాంగుడై । మంగళభేరికాహళ సమస్తధ్వనుల్ జెలగన్ జెలం
గుశో । ధాంగుడు రామమూర్తి మన కాపద బాపువిచారమేటికిన్ ॥౧౩౨॥
ఘాధరణీభరంబు ధరణీశ్వరనే నవరింప లేకనీ । పాదుకలందు బెట్టితిక
భారమునీయదెయుంచుదమ్ముడా । పాదుకలాత్మభక్తి పదపద్మములన్
దొడిగింపనొప్పన । న్మోదుడు రామమూర్తి మనమానముదీర్చు విచార
మేటికిన్ ॥౧౩౩॥ తమతమతారతమ్యముల తమ్ములుమంత్రులువానరు
లోహితుల్ । రమణులు రాజులధర్మలు బలంబులు నేసుగలుక్ పురం
గముల్ । గ్రమమునబంక్తులైగొలువగా ముదమార నయోధ్యకే
గభూ । రమణుడు రామమూర్తిమన రక్షణ శేయు విచారమేటికిన్ ॥
౧౩౪ ॥ వారిధిబంధనాదిజయ వర్తనవల్లనుతించుచుక్ మహా ।
గోరికమీరనాగరులు గుంపులుగాగనవీధి వీధినం । చారముతోను
శేంద్రభవ నంబునకీడగునాత్మగేహముక్ । జేరిన రామమూర్తిక్
మన చింతలుబాపువిచారమేటికిన్ ॥ ౧౩౫ ॥ అసురి దానవాధిపున
కర్కకుమారున కంగదాద్రిబ । ఖ్యాతవనాటపుంగవుల కందరికిన్
దగుమందిరంబులక్ । ప్రీతిహితోపచారమొన రింపవహాహితరు
నంపునద్దుణో । పేతుడు రామమూర్తిక్ మన పీడలుబాపు విచారమే
టికిన్ ॥ ౧౩౬ ॥ ధనమణి భూషణాంబరవి తానములాభరతుండు
తొంటికం । టెను దనవేళనెక్కువ గణించినవింతనచానిరానుతా ।
జ్ఞుడదగనొప్పచెప్పిన జెలంగుచునన్నియు జూచిచాలను । చ్చినఘ

నరామమూర్తిమన చింతలు బాపు విచార మేటికిన్ ॥ ౧౩౭ ॥ గుహు
డనుకు స్తవస్తువులు గూర్చిన మునీంద్రులు దానునగ్వని । ర్ఘరులుజను
ల్ సుతింపధర జానతితో జలధీజలంబులన్ । స్థిరగతి రాఘవాక్షి కభిషే
క మొనర్ప వెలంగు ధారుణీ । శ్వరుడగు రామమూర్తిమన జంటుగలం
మువిచార మేటికిన్ ॥ ౧౩౮ ॥ తగుమణిభూషణాంబరవి తానములంగ
ములందుచాలధ । ర్ధగధగమంచు శోభిల ప్రధానులు చారులువందిమా
గధుల్ । భోగపుపుల్గోమజాధిపుని బోలిసభన్ విలసిల్లు రాజరా । జగు
నరామమూర్తిమన కాపద బాపు విచార మేటికిన్ ॥ ౧౩౯ ॥ అన
[illegible] జలజాక్షకులీనులు రాజ్యపాలనల్ । జేసిన వేళ నెక్క
[illegible] దశరథరాజ్యసింహాసనమెక్కి కోటిజల జాస్త్రప్ర
[illegible] సుఖ్యప్రియా । ధ్యానుడు రామమూర్తిమన పాలగలందువి
చార మేటికిన్ ॥ ౧౪౦ ॥ [illegible] దిక్కులవిక్కటిలన్ స
[illegible] । పొందుగ ఛత్రచామరులు బూనిబరాబరిగొల్వమింటి
నం । [illegible] గానముసల్గరిపింపసంతసం । బంది
[illegible] రామమూర్తిమన కాపద బాపు విచార మేటికిన్ ॥ ౧౪౧ ॥ చెలగి ధరా
[illegible] విశేషప్రకానుకలిచ్చి మొక్కు స్వ । స్తులు తపసుల్ వచిం
పడతుల్ జయహారతులీయ వారధా । ములు నటనంబొనర్పన సమా
న మహామహిమంబులతోడ శోభిలు ఘనరామమూర్తిమన పీడలు బా
పు విచార మేటికిన్ ॥ ౧౪౨ ॥ ఆతరి వాసవుండు దన కంపిన కానుక దివ్యహా
రమున్ । సీతకొసంగి యాతరుణిచే హనుమంతునికంతమందుసం । ప్రీ
తినొసంగజేసి ముదిపించినమించిన సద్గుణాగ్రణి । [illegible] రామమూ
ర్తిమన పీడలు బాపు విచార మేటికిన్ ॥ ౧౪౩ ॥ ఘనమణిభూషణాంబర
ని కాయములందరకిచ్చిచాలమ । న్ననలొసరించి బాంధవ జనంబుల
రాజుల భానుజాదులన్ । దనుజులనాత్మశీమలకు దలచనమ్మిలొసం
గ్రసద్దయా । వననిధి రామమూర్తిమన వాంఛలొసంగు విచార మేటి

కిం॥ ౧౮౨ శ్రమలుసమాటలేక కలుషంబులపాల్ బడనీక జాతిధర్మము జెడనీక లోకుల నిరంతరమూరయుచుం సమస్తభోగములధరాసుతాయుతముగా బహునాళ్లులోకమేలుం గ్రహశ్రీ। రమణుడు రామమూర్తి మన రక్షణసేయువిచారమేటికిం॥ ౧౮౩॥

## కవిసంరక్షణాదివిశేషము.

శాతసనచ్చరిత్రముల నెల్లకవిత్వముగా రచించి బ్రఖ్యాతిని పద్యపద్యమున కంతమునం దగుధైర్యమానసా। స్వీతదృఢైకభక్తుడగు వెంకటకృష్ణుని బ్రోచునప్పుడో। పేతుడురామమూర్తి మన పీడలుబాపువిచారమేటికిం॥౧౮౪॥

ధరననగారివంశమున తామరసాక్షిపయోనిధిం బలెం। బరగిన రామయాఖ్యునకు భవ్యగుణాన్వితకొండమాంబయం। దరుణికిబుత్రుడైనతన దాసుని వెంకటకృష్ణునేలున। తత్పరుణుడు రామమూర్తి మన కాంక్షలొసంగువిచారమేటికిం॥౧౮౫॥

ఈమెడకృష్ణదాసునకు నెల్లయుదానుగదో చిరామరా। మాయనిజింహ్వానాడుచు సమస్తమతంబొనరించుకర్మముల్। త్రోయము లందుతోయజము తోబలెన్వాత్మమునర్పుసత్కృపా। తోయధిరామమూర్తి మన తోడుగలండువిచారమేటికిం॥౧౮౬॥

అనిశము కృష్ణదాసుకలు షావలినెల్లనడంచినెమ్మనం। బున గలకోర్కెలిచ్చునిక పుట్టుటచచ్చుటలేకశాశ్వతం। బనదగునైజలోనిలయంబు జయంబొనగూర్చునద్దయా। వననిధిరామమూర్తి మన వాంఛలొసంగువిచారమేటికిం॥౧౮౭॥

## పఠనాదివిశేషము.

ఇదిపఠియించుమహాత్ముల కీకృతికల్పితునట్లబోలెనా। వదలునా
రింపసేయుచుసుభంబులొసంగిసిరంతరంబున। స్మదమునబ్రోచియంత్య
మునమోక్షసుఖంబొనగూర్చుసద్దయా। స్పదుడగురాముమురారిమన
పాలగలండువిచారమేటికిన్॥౧౧౦॥

శ్రీరామకథా ప్రతిపాదక ధైర్యశతకము

సంపూర్ణము.



శ్రీ

## ప్రకటనం

కుడిగువన వ్రాయబడిన శతకములు కేవలభక్తిరసముగా బహుమంచిగానున్నవి. ఎడమవైపు వ్రాయబడిన గ్రంథములు ప్రస్తుతం రచియింపబడినవి యిందులో స్వారస్యం చిత్తగించగా విశదంకాగలదు చదువనిచ్ఛయించెడు నాముఖ్యసఖులు మొదలైయినవారికి తగుమాత్రం స్వల్పప్రతులు నావలన అచ్చుకూర్పింపబడినవి అచ్చుకు పూర్వమే వీటియొక్కయు యింతకు పూర్వం నాచేరచియింపంబడి సర్వధారినామ సంవత్సరములో అచ్చుకూర్పింపబడి కావలయువారికి వెలలేకుండా పంపగలనని ఆయా పుస్తకములయందునే ప్రకటన వ్రాయబడి ఆప్రకారం వ్యయం కాబడిన శతకములు అనగా యీదిగువవ కుడివైపు అగుపర్చిన వాటియొక్కయు భక్తిరసము స్వారస్యమును చూచి సార్వకాలమున్ను అచ్చుకూర్పించుక విక్రయపరుస్తు లాభమును సంపాదించుకునే కొరకు కొందరువర్తకులు మొదలయినవారు సర్కారువారి ఆక్టు ప్రకారం తమపేరట రిజిష్టర్ చేసి యివ్వవలెనని బహుగాకోరియుందురుకాని ఆక్టు కారం ఒకరియందే స్వాతంత్ర్యం పెట్టడంలో ఇతరులకు అధికారంలేనందున కొంత కాలం పిమ్మట గ్రంథములకు నష్టంసంభవించునవనే సందేహంవలన ఎవరికిన్ని రిజిస్టర్ చేయబడియుండదు. ఈగ్రంథములనుంచి ద్రవ్యలాభాభిలాషులైన వర్తకులేకాని ముద్రాక్షరశాలాధికారులేకాని కీర్తివిశేషమున కిచ్ఛయించెడు భగవద్భక్తులు మొదలయినవారలేకాని ఈ యావత్తుగ్రంథములున్ను తమతమ ఇష్టానుసారం వలయునప్పుడెల్లా అచ్చుకూర్పించుకొనుటకు నిండా స్వాతంత్ర్యం వుండగలదు నావలన ఆటంకం యెంతమాత్రంలేదు యేవిధంవలనేగాని గ్రంథప్రచురమునకు సహాయములైన సత్పురుషులనుగురించి నిండా ప్రార్థించుచున్నాడను.

౧ శ్రీరంగశతకం సీసపద్యములు అంత్యనేమములు అచ్చటచ్చట శ్లేంభశబ్దములు కూడా కూర్చబడినది.

౧ శ్రీరామకథాప్రతి పాదకధైర్యశతకం ఉత్పల మాలలు చంపకమాలలు రామాయణకథానుసారముగా ప్రతికాలములో పఠనకు తగినదిగానున్నది.

౧ శ్రీకృష్ణకథా ప్రతిపాదక ధైర్యశతకం ఉత్పల మాలలు చంపకమాలలు భాగవతదశమస్కంధకథానుసారముగా పఠనకు తగినదిగా నున్నది. పూర్వంలో స్వల్ప ప్రతులు అచ్చువేయింపంబడి వ్యయం అయినందున యిప్పుడు పునహా అచ్చువేయింపబడినది.

౧ విశ్వేశ్వరశతకం శార్దూల మత్తేభవృత్తములు ఈశ్వర పరం.

౧ సర్వసంబోధన కృష్ణశతకం కందపద్యములు.

౧ శ్రీహరిశతకం ఉత్పలమాలలు చంపకములు,

౧ హనుమంతశతకం కందపద్యములు రకారప్రాస.

౧ జీడికంటిరామశతకం కందపద్యములు రకారప్రాస.

౧ లక్ష్మీశతకం కందపద్యములు.

౧ శ్రీకృష్ణనామాంకిత స్త్రీవిరహ సీసశతకం.

---

గ్రంథకర్త.

అన్నగారి వెంకటకిషన్ రావు,
హాలుమొకాం, బాగు
అంబరుపేట, హాయిదరాబాద
దక్కన్.

# తప్పొప్పులు.

| పుటసంఖ్య | పద్యసంఖ్య | పంక్తిసంఖ్య | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| ౧ | ౩ | ౯ | దినీశ | దినేశ |
| ౧ | ౪ | ౧౨ | పురుషత్వముదగు | పురుషత్వముగాదగు |
| ౧ | ౫ | ౧౬ | దబున | దంబున |
| ౨ | ౧౦ | ౧౬ | నల్లు | నట్లు |
| ౩ | ౧౭ | ౧౬ | సంతసించినరామమూర్తి | సంతసించినఘనరామమూర్తి |
| ౫ | ౩౪ | ౨౪ | సమ్మదపడు | సన్మదపడు |
| ౬ | ౩౬ | ౩ | అమకు | అమ్మకు |
| ౬ | ౩౭ | ౯ | పుతిని | పుత్రిని |
| ౬ | ౪౦ | ౧౮ | నేగడు | నేగుడు |
| ౬ | ౪౦ | ౧౯ | కింకను | కింకనను |
| ౬ | ౪౨ | ౨౬ | డవుట | డాట |
| ౬ | ౪౨ | ౨౬ | జాం | జాల |
| ౭ | ౪౪ | ౫ | శబరి | శబర |
| ౭ | ౪౪ | ౫ | దామొనర్ప | దాటూనర్ప. |
| ౭ | ౪౬ | ౧౪ | చిత్రకూటముక్ గ్గైకొనియచ్చటక్ నిలువగాదగునంచు | చిత్రకూటమందాకరమంచునిల్వదగునంచు |
| ౭ | ౪౭ | ౧౬ | వేయబో | వేయగా |
| ౮ | ౫౪ | ౧౫ | మానిచే | మానిచే |
| ౮ | ౫౪ | ౧౭ | జంట | దంట |
| ౯ | ౫౭ | ౨ | కార్య | కామ్య |
| ౯ | ౬౦ | ౧౦ | బకదిన | ఒకదిన |
| ౧౦ | ౬౫ | ౩ | విధించు | వధించు |
| ౧౧ | ౮౦ | ౨ | ఇనతనయు | తనయుం |
| ౧౨ | ౮౧ | ౬ | కేసరి | కేసరీ |

| పుటసంఖ్య | పద్యసంఖ్య | పంక్తిసంఖ్య | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|---|
| ౧౨ | ౮౧ | ౮ | పభో | ప్రభో |
| ౧౨ | ౮౨ | ౯ | తుల్య | తుల్య |
| ౧౨ | ౮౩ | ౧౩ | యాంజాతను | భూంజాతను |
| ౧౨ | ౮౫ | ౨౦ | ఆసితిచేతిముద్రిక | ఆసతియాంనవాలును |
| ౧౨ | ౮౫ | ౨౧ | దేర్చి | జేర్చి |
| ౧౩ | ౮౭ | ౩ | దన్నులబడి | దెప్పలబడి |
| ౧౩ | ౮౭ | ౩ | ననుᳵదయసేయు | ప్రభోదయశేయు |
| ౧౩ | ౮౯ | ౧౪ | లక్ష్యమటంచుధీమంతుడు | లక్ష్యమటంచునెంచుధీమంతు |
| ౧౩ | ౯౧ | ౧౭ | శయ్యామిక | కయ్యామిక |
| ౧౪ | ౯౫ | ౬ | ముల్బరవ | ముᳵబరవ |
| ౧౫ | ౧౦౬ | ౧౯ | వాలిసురాది | వాలిసుతాది |
| ౧౫ | ౧౦౭ | ౨౨ | సభావలంబుౖడై | సఖావలంబుౖడై |
| ౧౬ | ౧౧౨ | ౧౨ | అన్ని | అగ్ని |
| ౧౬ | ౧౧౩ | ౧౮ | నానినముఖంబున | వాని |
| ౧౬ | ౧౧౪ | ౨౨ | గుడిపించు | నిగుడించు |
| ౧౬ | ౧౧౫ | ౨౫ | విదలించు | విదళించు |
| ౧౬ | ౧౧౫ | ౨౫ | నేర్పరితుడగు | నేర్పరియగు |
| ౧౭ | ౧౧౬ | ౨ | విభీమ | విభీష |
| ౧౭ | ౧౧౮ | ౮ | ౖబయాంగనల్ | ౖబియాంగనల్ |
| ౧౭ | ౧౧౯ | ౧౨ | వులెల్ల | వులెల్ల |
| ౧౮ | ౧౨౫ | ౭ | నమానినుౖలై | సమానినుౖలై |
| ౧౮ | ౧౨౭ | ౧౬ | జాలయోచన | యోచన |
| ౧౯ | ౧౩౩ | ౯ | ధరణీ | ఞాధరణీ |
| ౧౯ | ౧౩౬ | ౨౨ | సద్గుణో | సద్గుణో |
| ౨౦ | ౧౪౮ | ౧౩ | ఈమెడ | ఏమెడ |